# GOVERNMENT OF ANDHRA PRADESH

## ABSTRACT

**Motor Vehicles-Amendment to Rule 185 of the Andhra Pradesh Motor Vehicles Rules, 1989-Final Notification-Orders-Issued**

## TRANSPORT, ROADS & BUILDINGS (TR&B) DEPARTMENT

G.O.Ms.No. 35 Dated : 16-03-2011

1. G.O.Ms.No.139 Transport, Roads & Buildings (TR&B) Department, Dated: 05-10-2010

**AMENDMENT**

**(4) In rule 185 of the said rules, after clause (f), the following clause ,shall be inserted, namely:**

**(g) Additional conditions for the Educational Buses (Both Schools & Colleges):**

(1) School/College name with address, telephone number and mobile number shall be displayed on the left side and rear exterior of the vehicle.

(2) The age of the driver appointed to an Educational Institution Bus shall not be more than 60 years.

(3) The School/College management shall maintain a health card for each driver. The general health condition like BP, Sugar and Eye sight shall be checked up every quarter by the management at their cost and the record shall be preserved.

(4) The management while appointing the driver shall get the Licence particulars verified with the concerned RT A offices to confirm genuineness.

(5) The management shall appoint the drivers who have minimum 5 years of experience of driving the similar category of vehicle.

(6) The parents committee should be informed about the appointment of the driver.

(7) The vehicle shall be inspected by the Principal and the parents committee every month to verify the mechanical condition and functioning of other external features like Wind screen wipers, Lighting etc; The findings shall be recorded in a separate register maintained for the purpose.

(8) A serially page numbered complaint book shall be made available in every vehicle. Every month the book shall be inspected by the Principal to go through the complaints and to take . necessary remedial measures.

(9) An emergency exit shall be provided in the vehicle and the words "EMERGENCY EXIT" shall be displayed prominently in the vehicle.

(10) First Aid box with necessary medicines and equipment as indicated in the lists A and B of sub rule (b) above shall be kept in the vehicle. Every week the Principal / Authorised person shall check the First Aid box. Every month the Parents committee shall check the First Aid box. A separate register shall be maintained for this purpose.

(11) The management should provide suitable parking place preferably within the premises for the buses.

(12) The students should be made to embark or disembark within the school premises for the safe boarding of students.

(13) Every Educational Institution Bus shall have atleast one Attendant. But the Attendant shall never be allowed to drive the vehicle under any circumstances.

(14) The driver and the attendant of Educational Institution Bus shall wear uniform as prescribed by the Transport Commissioner, Andhra Pradesh.

(15) The vehicle shall carry a complete list of the children travelling by that particular bus. The list shall include the details of children like Names, Class, Residential Address and Point of halt. for the student's embarkation and disembarkation near his / her residence against the student's

P.T.O.

name. The list will also indicate the route plan duly attested by the principal showing the place of origin, terminal and detailed route of the bus.

(16) The Educational Institution Bus shall be equipped with convex cross view mirrors by which the driver can see the exit and entrance clearly. It shall also be equipped with large parabolic rear. view mirror to enable the driver to have a clear view of the inside of the bus.

(17) The bus shall have one fire extinguisher, dry powder located pear the engine compartment.

(18) The bus shall have provision for bag-rags under the seats.

(19) The bus shall have vertical sanctions appropriately spaced from each other and firmly routed to the roofs and surface of the stanchions and the floor of the vehicle is made of material which is non-slippery.

(20) The vehicle shall have amber flashing lights on the top of the four corners (not on the roof) !n the exterior which shall be activated when the vehicle is stopped for mounting or alighting of Its occupants.

(21) The vehicle shall have a board of size 400 mm X 400 mm secured firmly on the front and the rear exterior of the vehicle for display of the fact that the vehicle is being used for the purpose of school/college. The board shall have painted two school going children (One girl and One boy) of height not less than 250 mm in black colour. Below the pictures, the words "SCHOOL BUS" or "COLLEGE BUS" as the case may be shall be written in Black colour and the height of the letters must be atleast 100 mm and the line thickness of the type must. be at least 11 mm.

(22) The permit issued in respect of Educational Institution Bus shall be deemed to be invalid from the date on which the vehicle concerned completes the age as prescribed by the Transport Commissioner.

(23) The Driver of every Educational Institution Bus shall undergo one day refreshers training course in the month of April/May every year to be organized by JTC / DTC / R TO and a certificate which shall be valid for one year from the date of training shall be obtained from the concerned authority.

(24) The doors of Educational Institution Bus shall be fitted with\ safe locking system.

(25) There shall be three horizontal bars with gap not exceeding 31" between the said bars to the side windows.

(26) No Educational Institution Bus shall carry students in excess of its permitted seating capacity.

(27) Every Educational Institution shall maintain at least one spare bus for every 10 Educational Institution buses owned by them.

(28) The management of Educational Institution shall conduct one day Road Safety classes every year for the students in consultation with Transport Department, Police Department and Education Department.

(29) The first step of the foot board shall be at a height of not exceeding 325 mm from the ground and all steps are fitted with non-slip treads.

(30) The bus shall be provided with hand rails along the steps at the front door which shall also be used as entry and exit door.

(31) The management and the parents committee should be involved in making one teacher and a parent to travel in the bus from the starting point and to end point every day by turns. They should sit at the rear of the vehicle and watch the student's safety.

32) While embarking and disembarking is going on, the Attendant shall stand outside near the bus to see that safe embarking and disembarking is taken place.

(5) Provided that the condition Nos. (6), (7), (14), (24), (28), (29), (30) and (31) are not applicable to the educational institution buses exclusively used for transporting the students studying above 10th class.

(BY ORDER AND IN THE NAME OF THE GOVERNOR OF ANDHRA PRADESH)

DINESH KUMAR

PRINCIPAL SECRETARY TO GOVERNMENT

R.T.A., Hyderabad

# ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము

(ఆబ్‌స్ట్రాక్ట్)

## రవాణా, రోడ్డు మరియు భవనాల శాఖ (TR&B)

మోటారు వాహనములు-ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ మోటారు వాహనాల చట్టం 1989, రూలు 185 నందు సవరణలు-తుది నోటిఫికేషన్-ఆదేశాలు- జారీ.

**జి.ఓ.ఎంఎస్. నెం. 35** **తేది : 16-03-2011**

1. జి.ఓ. ఎంఎస్. నెం. 139 రవాణా, రోడ్డు మరియు భవనాల (TR&B.) శాఖ, తేది: 05-10-2010

### సవరణ

**4. చేయబడిన చట్టాలలోని 185వ చట్టంలో, క్లాజ్ (F) తరువాత ఈ క్రింద చెప్పబడిన క్లాజును చేర్చవలసి వుంది. అదేమనగా (G) విద్యాసంస్థల బస్సులకై (పాఠశాలలు మరియు కళాశాలలు రెండింటి విషయంలోనూ) అదనపు నిబంధనల గురించి.**

(1) సదరు పాఠశాల / కళాశాల పేరు, టెలిఫోన్ నెంబర్ మరియు మొబైల్ నెంబర్‌తో సహా పూర్తి చిరునామా బస్సు ఎడమ వైపున మరియు ముందు భాగంలో స్పష్టంగా కనిపించేలా వ్రాయించాలి.

(2) విద్యాసంస్థ బస్సు డ్రైవర్‌గా నియమించబడే వ్యక్తి వయస్సు 60 సంవత్సరాలను మించి ఉండరాదు.

(3) పాఠశాల / కళాశాల యాజమాన్యం తమ ప్రతి బస్సు డ్రైవర్ యొక్క ఆరోగ్యపట్టిక (హెల్త్‌కార్డ్)ను నిర్వహించాలి. రక్తపోటు (బి.పి.), షుగర్, కంటిచూపు వంటి ప్రాథమిక ఆరోగ్య పరీక్షలను ప్రతి మూడు నెలలకొకసారి తమ స్వంత ఖర్చుపై పాఠశాల / కళాశాల యాజమాన్యమే చేయించాలి. సదరు రికార్డులను జాగ్రత్త పరచవలసి ఉంటుంది.

(4) బస్సు డ్రైవర్‌ను నియమించేముందు విద్యాసంస్థ యాజమాన్యం సదరు డ్రైవర్ కలిగి వున్న లైసెన్స్ మొదలైన పేపర్లలో నిజానిజాలను తెలుసుకొనేందుకు సంబంధిత ఆర్.టి.ఎ. ఆఫీస్‌ను సంప్రదించాలి.

(5) అదే క్యాటగిరీ వాహనాన్ని (బస్సును) కనీసం 5 సంవత్సరాలు నడిపిన అనుభవం గల డ్రైవర్‌లను మాత్రమే విద్యాసంస్థ యాజమాన్యం నియమించాలి.

(6) సదరు డ్రైవర్ నియామకం గురించి పేరెంట్స్ కమిటీకి తెలుపవలసి వుంటుంది.

(7) బస్సుకు సంబంధించిన బాహ్య పరికరాలు, విండ్ స్క్రీన్, వైపర్స్, లైటింగ్స్ మొ॥న వాటి మెకానికల్ కండిషన్ మరియు పనితీరును తెలుసుకొనేందుకు నెలకొకసారి ప్రిన్సిపాల్ మరియు పేరెంట్స్ కమిటీ బస్సును తనిఖీ చేయాలి. లభించిన సమాచారమును అందునిమిత్తమే నిర్వహింపబడే ప్రత్యేక రిజిస్టర్‌లో నమోదు చేయాలి.

(8) క్రమసంఖ్య గల కంప్లయింట్ బుక్‌ను ప్రతి వాహనంలోనూ అందుబాటులో ఉంచాలి. అందులో నమోదు చేయబడిన కంప్లయింట్స్‌ను పరీక్షించి వాటి పరిష్కారం నిమిత్తం అవసరమైన చర్యలు తీసుకోవడానికి అనుగుణంగా ప్రతి నెలకొకసారి ప్రిన్సిపాల్ ఆ కంప్లయింట్ బుక్‌ను తనిఖీ చేయాలి.

(9) ప్రతి వాహనం (బస్సు)లో ఒక అత్యవసర ద్వారము కల్పించాలి. దానిపై స్పష్టంగా కనిపించేలా "అత్యవసర ద్వారము" (Emergency Exit) అని వ్రాయించాలి.

(10) లిస్ట్ ఎ మరియు బి ఉపచట్టం (బి)లో తెలుపబడిన విధంగా ప్రతి వాహనంలోనూ అవసరమైన మందులు మరియు పరికరాలతో కూడిన ప్రథమచికిత్స పెట్టె (First Aid Box) ను అందుబాటులో ఉంచాలి. వారానికొకసారి ప్రిన్సిపాల్ లేదా సంబంధిత అధికారి ఈ ఫస్ట్ ఎయిడ్ బాక్స్‌ను తనిఖీ చేయాలి. నెలకొకసారి పేరెంట్స్ కమిటీ ఈ ఫస్ట్ ఎయిడ్ బాక్స్‌ను తనిఖీ చేయాలి. ఇందునిమిత్తమే ఒక ప్రత్యేక రిజిస్టర్‌ను నిర్వహించాలి.

(11) యాజమాన్యం బస్సుల పార్కింగ్‌కొరకు పాఠశాల / కళాశాల ఆవరణలోనే స్థలమును కేటాయించవలసి ఉంటుంది.

(12) విద్యార్థుల సురక్ష నిమిత్తం వారు పాఠశాల / కళాశాల ఆవరణలోనే బస్సునుండి దిగడం కాని ఎక్కడం కాని చేయునట్లు వారిని ప్రేరేపించాలి.

(13) ప్రతి విద్యాసంస్థ బస్సు కనీసం ఒక అటెండర్‌ను కలిగి ఉండాలి. అయితే ఎట్టి పరిస్థితుల్లోనూ బస్సు అటెండర్‌ను వాహనం నడపడానికి అనుమతించకూడదు.

(14) ఆంధ్రప్రదేశ్ ట్రాన్స్‌పోర్ట్ కమిషనర్ పేర్కొన్న విధంగా విద్యాసంస్థ బస్సు డ్రైవర్ మరియు అటెండర్ వారికివ్వబడిన యూనిఫామ్‌ను విధిగా ధరించాలి.

(15) సదరు బస్సులో ప్రయాణిస్తున్న విద్యార్థుల పట్టిక ఆ బస్సులో తప్పకుండా వుండాలి. విద్యార్థుల పేర్లు, తరగతులు, ఇళ్ళ చిరునామాలు మరియు వారు దిగవలసిన స్థలం యొక్క వివరాలు ఆ లిస్టులో ఉండాలి. విద్యార్థి పేరుకు ఎదురుగా అతను / ఆమె దిగవలసిన /

(త్రిప్పిచూడుము)

ఎక్కవలసిన స్థలం పేరు సూచించాలి. బస్సు బయలుదేరు స్థలం, మధ్యలో ఆగే స్థలాలు, బస్సు రూట్‌ను తెలియజేస్తూ ప్రిన్సిపాల్‌చే జతపరచబడిన రూట్‌ప్లాన్ కూడా సదరు లిస్టుతో జతపరచబడి ఉండాలి.

(16) విద్యాసంస్థ బస్సు డ్రైవర్, బస్సులో విద్యార్థులు ఎక్కడం, దిగడం సరిగ్గా, స్పష్టంగా గమనించేందుకు కన్వెక్స్ క్రాస్ వ్యూ అద్దాలు అమర్చబడాలి. బస్సులో ఒక పెద్ద పారదర్శక అద్దం (మిర్రర్)కూడా అమర్చాలి, తద్వారా వాహనం నడిపే డ్రైవర్‌కు బస్సు లోపలి భాగం స్పష్టంగా కనబడేలా ఉంటుంది.

(17) బస్సు ఇంజన్ కంపార్ట్‌మెంట్‌లో ఒక అగ్నిమాపకయంత్రం (ఫైర్ ఎక్స్‌టింగ్విషర్), పొడి అందుబాటులో ఉంచాలి.

(18) బస్సులో సీట్ల కింద బ్యాగులు ఉంచుకొనేందుకు అరల ఏర్పాటు ఉండాలి.

(19) బస్సులో తగు దూరంలో అక్కడక్కడ నిలువు స్తంభాలు, కప్పును, బస్సు నేలభాగాన్ని కలుపుతూ ఏర్పాటు చేయాలి. ఈ స్తంభాలు కాని, బస్సు నేలభాగం కాని జారకుండా వుండే మెటీరియల్ (లోహం)తో చేయబడి వుండాలి.

(20) వాహనానికి నాలుగు వైపుల పై భాగం మూలల్లో (రూఫ్‌పై కాదు) బయటివైపు యాంబర్ (గాఢ పసుపు పచ్చని) రంగుగల ఫ్లాషింగ్ లైట్లు అమర్చాలి. బస్సులో నుండి విద్యార్థులు దిగేటప్పుడు, ఎక్కేటప్పుడు ఈ లైట్లను వెగిలించాల్సి ఉంటుంది.

(21) సదరు బస్సు పాఠశాల / కళాశాల నిమిత్తం ఉపయోగించబడుతోందని తెలియజేయడానికి వీలుగా వాహనం ముందు భాగంలో పైన సుమారు 400 ఎం.ఎం. × 400 ఎం.ఎం. సైజు బోర్డు, సరిగ్గా అమర్చాలి. ఆ బోర్డు మీద 250 ఎం.ఎం.లకు తగ్గని ఎత్తులో ఇద్దరు పాఠశాల విద్యార్థులు (ఒక అమ్మాయి ఒక అబ్బాయి) నల్లరంగులో చిత్రించబడి ఉండాలి. ఆ చిత్రం కింద "స్కూల్ బస్" లేదా "కళాశాల బస్" అని, నల్లరంగులో కనీసం 100 ఎం.ఎం.ల సైజు అక్షరాలలో వ్రాయబడాలి. అక్షరాల గాఢత సైజు కనీసం 11 ఎం.ఎం. ఉండాలి.

(22) ట్రాన్స్‌పోర్ట్ కమిషనర్‌చే జారీ చేయబడిన విద్యాసంస్థ బస్ పర్మిట్, దానిపై వ్రాయబడిన బస్ జీవితకాలం (వ్యవధి) తేది ముగిసిన నాటినుండే సమాప్తమయినట్లు భావించవలసి ఉంటుంది.

(23) ప్రతి విద్యాసంస్థ డ్రైవర్ సంవత్సరానికి ఒకసారి ఏప్రిల్ / మే నెలలో జెటిసి/డిటిసి/ఆర్‌టిఓ ద్వారా నిర్వహించబడే ఒక్కరోజు రిఫ్రెషర్స్ ట్రైనింగ్ కోర్స్‌లో పాల్గొనాల్సి వుంటుంది. సదరు తేదీన సంబంధిత అధికారులచే డ్రైవర్‌కు జారీ చేయబడిన సర్టిఫికెట్ ఒక సంవత్సరం వరకు చెల్లుబాటులో ఉంటుంది.

(24) విద్యాసంస్థ బస్సుల తలుపులు సురక్షిత లాకింగ్ సిస్టమ్‌తో అమర్చబడి వుండాలి.

(25) సైడ్ విండోలకు మధ్యలో 31" కు మించని దూరంలో అడ్డంగా మూడు (3) లోహపు కడ్డీలు అమర్చబడి ఉండాలి.

(26) ఏ విద్యాసంస్థ బస్సు కూడా పరిమిత సీటింగ్ కెపాసిటీ (సామర్థ్యం) కన్నా ఎక్కువ మంది విద్యార్థులను తీసుకొని వెళ్ళరాదు.

(27) ప్రతి విద్యాసంస్థ తాను కలిగివున్న ప్రతి 10 బస్సులకు అదనంగా (స్పేర్) కనీసం ఒక బస్సును కలిగివుండాలి.

(28) ప్రతి విద్యాసంస్థ యాజమాన్యం, ట్రాన్స్‌పోర్ట్ శాఖ, పోలీస్‌శాఖ మరియు విద్యాశాఖ సౌజన్యంతో విద్యార్థులకు సంవత్సరానికి ఒకరోజు రోడ్ సేఫ్టీ తరగతులు నిర్వహించాలి.

(29) బస్సు ఫూట్‌బోర్డుపై మొదటి మెట్టు భూమినుండి 325 ఎం.ఎం.ల ఎత్తుకు మించరాదు. అన్ని మెట్లు జారకుండా వుండే లోహంతో అమర్చబడి వుండాలి.

(30) బస్సులో ఎక్కేటప్పుడు, దిగేటప్పుడు పట్టుకొనేందుకు వీలుగా బస్సు ముందరి తలుపు మెట్లకు సమాంతరంగా రైలింగ్‌లు ఏర్పాటు చేయాలి.

(31) యాజమాన్యం మరియు పేరెంట్స్ కమిటీ సమన్వయంతో బస్సు బయలుదేరు స్థలం నుండి గమ్యస్థానం వరకు ప్రతిరోజు వంతులవారిగా ఒక టీచర్, ఒక పేరెంట్ బస్సులో ప్రయాణించేలా చూడాలి. వారు బస్సు ముందరి భాగంలో కూర్చుని విద్యార్థుల సంరక్షణను చూడాల్సి ఉంటుంది.

(32) విద్యార్థులు బస్సు ఎక్కేటప్పుడు, దిగేటప్పుడు బస్సు అటెండెంట్ బస్సు బయట దగ్గరగా నిల్చబడి విద్యార్థులు బస్సునుండి సురక్షితంగా దిగేలా, ఎక్కేలా చూడాలి.

**5.** జారీ చేయబడిన నిబంధనలలో నుండి నెం. (6), (7), (14), (24), (28), (29), (30) మరియు (31) లు ప్రత్యేకించి 10వ తరగతి కన్నా పై తరగతులలో చదివే విద్యార్థుల ప్రయాణం నిమిత్తం ఉపయోగించే విద్యాసంస్థ బస్సుల విషయంలో వర్తించవు.

(ఆంధ్రప్రదేశ్ గవర్నర్ పేరున మరియు ఆదేశానుసారం)

**దినేష్ కుమార్**

ప్రభుత్వ ప్రిన్సిపల్ సెక్రటరీ

**ఆర్‌టిఏ, హైదరాబాద్**